క్లుప్తంగా

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

మార్టూరు: జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు డ్రైవర్తో సహా మరో నలుగురు గాయపడ్డారు. 108 సిబ్బంది స్థానికుల వివరాల మేరకు.. తిరుపతి నుంచి విజయవాడ వెళ్తున్న కారు డ్రైవర్ సోమవారం ఉదయం 3 గంటల ప్రాంతంలో నిద్రమత్తులోకి జారుకోవడంతో స్థానిక ఫ్లైఓవర్ సమీపంలో కారు అదుపుతప్పి డివైడర్ కు ఢీ కొట్టింది. ప్రమాదంలో డ్రైవర్‌తో సహా కారులో ఉన్న నలుగురు ప్రయాణికులకు గాయాలు కావడంతో 108 సిబ్బంది క్షతగాత్రులను చిలకలూరిపేట ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

దగ్గుబాడుకు చేరిన సాగర్ జలాలు

దగ్గుబాడు (కారంచేడు): గ్రామాల్లో తాగునీటి చెరువులను నింపేందుకు అవసరమైన తాగునీటిని నీటిపారుదల శాఖ అధికారులు విడుదల చేశారు. నాగార్జునసాగర్ కుడి కాలువకు విడుదల చేసిన తాగునీటి ఆదివారం రాత్రి కారంచేడు మండలంలోని దగ్గుబాడుకు చేరుకున్నాయి. ఈ సాగర్ కాలువ ద్వారా విడుదల అయిన తాగునీటిని జేఈ ఎం రాజేష్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నాడు. మొదటి ప్రాధాన్యతగా మండలంలోని దగ్గుబాడు, నాయుడువారి పాలెం, జరుబులవారిపాలెం, పోతినవారి పాలెం గ్రామాలకు అందిస్తున్నామన్నారు. రెండో ప్రాధాన్యతగా కొడవలివారిపాలెం, ఆదిపూడి, యర్రంవారిపాలెం గ్రామాలకు కూడా తాగునీటిని అందిస్తామన్నారు. దగ్గుబాడు ఎంపీటీసీ సభ్యుడు షేక్ మౌలాలీ సుమారు 350 మంది ఉపాధి కూలీలతో కాలువలో ఉన్న చెత్తా, చెదారం, తూటులను తొలగించి, నీటి ప్రవాహానికి అడ్డంకులను తొలగించారు.

పర్చూరు (చినగంజాం): మండలంలోని రమణాయ పాలెం చెరువును సర్పంచ్ కారుమూడి శ్రీనివాసరెడ్డి కృష్ణా జలాలతో నింపారు. ఇటీవల బాపట్ల ఆర్డీఓ జీ రవీందర్ స్థానిక తహసీల్దార్ సుబ్బయ్యతో కలిసి రమణాయపాలెం చెరువును పరిశీలించారు. సర్పంచ్ శ్రీనివాసరెడ్డి గ్రామస్తులకు నీటి ఎద్దడి రాకుండా కాలువలను బాగుచేసి చెరువుని కృష్ణా జలాలతో నింపారు.

దివ్యాంగుడికి ఆర్థిక సాయం

పర్చూరు (చినగంజాం): స్థానిక ఇందిరా కాలనీలో శారీరక అంగవైకల్యం కలిగిన కట్టా పోతురాజుకి పర్చూరు గ్రామానికి చెందిన దాత కోట శ్రీనివాసరావు రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారంలో పోతురాజు దీనస్థితిని గమనించిన శ్రీనివాసరావు గమనించి చలించిపోయారు. ఆయన సోమవారం స్వయంగా పోతురాజు ఇంటికి వెళ్లి ఆర్థిక సాయాన్ని స్వయంగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దేవరకొండ వెంకన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

త్వరలో తెలుగుదేశం పార్టీ ఖాళీ

- వైఎస్సార్ సీపీ గెలుపు కోసం అందరం కృషి చేద్దాం
- టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన 35 ఎస్టీ కుటుంబాలు



వైఎస్సార్ సీపీలోకి చేరిన కడవకుదురు ఎస్టీ కుటుంబాలు

చినగంజాం: త్వరలో తెలుగుదేశం పార్టీ త్వరలో ఖాళీ అవుతోందని పర్చూరు వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయనను కలిసేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలతో ఆయన మాట్లాడారు. మాజీ సర్పంచ్ కోటయ్య, మండల జేసీఎస్ కన్వీనర్ కోమట్ల శివరామరెడ్డి ఆధ్వర్యంలో కడవకుదురు ఎస్టీ కాలనీలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరేందుకు వచ్చిన 20 కుటుంబాల వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు పెదగంజాం 2 ఎంపీటీసీ యల్లావుల తిరుపతిరావు ఆధ్వర్యంలో పెదగంజాం పంచాయతీ ఆవులదొడ్డిగొల్లపాలెం నుంచి వచ్చిన పలు కుటుంబాల బాలాజీని కలిసి శాలువాతో సత్కరించిన అనంతరం గ్రామంలోని బీసీ లంతా మద్దతు తెలుపుతున్నట్లు ఆయన గెలుపు కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. రాజు బంగారుపాలెం పంచాయతీ శాంతి నగర్ గ్రామానికి చెందిన మరో 15 కుటుంబాలు ఆయనను కలిసి రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి తమ మద్దతు ఉంటుంద హామీ ఇచ్చారు. ఈసందర్భంగా బాలాజీ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న సమస్యలను తాను పరిష్కరిస్తానని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకొని వస్తే ప్రాధాన్యతా క్రమంలో అన్ని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. మే 13న జరిగే ఎన్నికలలో పర్చూరు అసెంబ్లీకి తనను, బాపట్ల పార్లమెంట్‌కు నందిగం సురేష్‌ను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆసోది బ్రహ్మానందరెడ్డి, ఎం హేమంత్ రెడ్డి, సందు రవితేజ, నల్లమోపు జయసింహారెడ్డి, సందు రవితేజ, అనంత శ్రీను, నారపరెడ్డి, రఘురామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాలాజీని కలిసి సత్కరిస్తున్న పెదగంజాం బీసీ కుటుంబాలు



బాలాజీని కలిసి మద్దతు తెలిపిన శాంతినగర్ గ్రామ కుటుంబాలు

కరణం గెలుపు కోసం సైనికుల్లా పనిచేస్తాం



బాలినేని సమక్షంలో కరణం వెంకటేష్‌కు మద్దతిస్తున్న నాయకులు

- బాలినేని సమక్షంలో వెంకటేష్‌కు మద్దతు ప్రకటించిన నాయకులు

చీరాల: వైఎస్సార్ సీపీ పార్టీ చీరాల అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ గెలుపు కోసం సైనికుల్లా పనిచేస్తామని ఈపురుపాలెం నాయకులు పేర్కొన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఈపురుపాలెం నాయకులు వెంకటేష్‌కు మద్దతు ప్రకటించారు. సోమవారం ఒంగోలులోని బాలినేని నివాసంలో ఈపురుపాలెం సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ గోలి ఆనందరావు, మాజీ ఎంపీటీసీ పి.వెంకటేశ్వరరావు, బి.కోటేశ్వరరావు, కె.రవికుమార్, జి.సుబ్బారావులు వెంకటేష్‌కు మద్దతు ప్రకటించారు. వెంకటేష్‌ను గెలపించుకుని చీరాల సీటును సీఎం జగనన్నను బహుమతిగా అందించేందుకు సైనికుల్లా పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించుకుతీరుతామని బాలినేనికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు బాలాజీ, భాస్కరరావు, వెంకటరమణ, సుబ్బారవు తదితరులు ఉన్నారు.

హనిమిరెడ్డిని కలిసిన వలంటీర్లు



రాజీనామా చేసిన రేణింగవరం వలంటీర్లతో హనిమిరెడ్డి

జే.పంగులూరు: వలంటీర్ల వ్యవస్థ కొనసాగాలన్నా, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలన్నా మళ్లీ జగనన్న ప్రభుత్వం తెచ్చుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రేణింగవరం గ్రామానికి చెందిన 9 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. అనంతరం హనిమిరెడ్డిని సర్పంచ్ హరిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో అద్దంకి పార్టీ కార్యాలయంలో కలిసి వారికి సంఘీభావం తెలిపారు. హనిమిరెడ్డి గెలుపునకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ స్వయంపు హనుమంతురావు, నాయకులు, వలంటీర్లు ఉన్నారు.

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని పమిడిపాడు గ్రామ నాయకులు నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డిని సోమవారం కలసి తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. వీరిలో మాజీ సొసైటీ అధ్యక్షుడు కేసరి వెంకటరెడ్డి, గాలి గోపాల్‌రెడ్డి, ఏ.శ్రీనివాసరావు, ఈమని అంజిరెడ్డి, పల్లెర్ల శ్రీనివాసరెడ్డి, బుట్టా రక్షణ, పాలపర్తి జోసఫ్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వైఎస్సార్‌సీపీ పార్టీ గెలుపు కోసం తమవంతు కృషి చేస్తామని తెలిపారు. యర్రబాలెం గ్రామానికి చెందిన తొమ్మిది మంది వలంటీర్లు రాజీనామా పత్రాలను సోమవారం పంచాయితీ కార్యదర్శికి అందచేశారు. అనంతరం హనిమిరెడ్డిని కలసి తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సర్పంచ్ బీ.నాగరాజు, మాజీ ఎంపీపీ అన్నెం అంజిరెడ్డి, వలంటీర్లు ఉన్నారు. తమ్మవరం గ్రామానికి చెందిన 9మంది వలంటీర్లు తమ పదవులకు రాజీనామా చేసి హనిమిరెడ్డికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అద్దంకి మార్కెట్ యార్డు చైర్మన్ జజ్జర ఆనందరావు, ఎంపీటీసీ శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షుడు పోతుల వెంకటస్వామి, మాజీ సర్పంచ్ అంజయ్య పాల్గొన్నారు.



పమిడిపాడు గ్రామస్తులతో అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి



హనిమిరెడ్డికి మద్దతు తెలుపుతున్న తమ్మవరం వలంటీర్లు

మత్స్యకారుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

- చీరాల అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్‌ను గెలిపించేందుకు సమష్టి కృషి చేయాలి
- వాడరేవు నాయకులతో ఎమ్మెల్యే కరణం బలరాం సమావేశం



వాడరేవు ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బలరామకృష్ణమూర్తి

చీరాల టౌన్: గంగపుత్రల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యతనిచ్చి ఆదుకున్నారని చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. మండలంలోని వాడరేవు గ్రామంలో సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, ముఖ్య నాయకులు, గ్రామపెద్దలతో సోమవారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కరణం మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమాన్ని విస్మరిస్తే 2019లో అధికారం చేపట్టిన సీఎం జగనన్న మత్స్యకారుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిచ్చారన్నారు. వేట నిషేధంలో ప్రతి ఏటా మత్స్యకారుడుకి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారని చెప్పారు. పర్యాటకరంగంతో పాటుగా తీర ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారని చెప్పారు. వాడరేవు రూపురేఖలు మార్చేలా వాడరేవు–పిడుగురాళ్ల 167 హైవే నిర్మాణ పనులతో పాటుగా వాడరేవుకు ఫిషింగ్ హార్బర్ పనులను సీఎం వర్చువల్‌గా ప్రారంభించారన్నారు. గంగపుత్రుల సంక్షేమం కోసం మత్స్యకార భరోసాని అందించి అండగా నిలిచిన సీఎం జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంగా పీఠం అధిష్టిస్తేనే అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగనన్న చేసిన మేలును మరువకుండా ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌ను, ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించాలన్నారు.

వెంకటేష్‌కు అండగా నిలవాలి..

తన హయాం నుంచి తన కొడుకు హయాంలో చీరాలను సుందరంగా, పర్యాటకంగా వృద్ధిలోకి తీసుకువచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రతి ఒక్కరూ చీరాల ఎమ్మెల్యేగా వెంకటేష్‌ను గెలిపించేందుకు సమష్టిగా కృషి చేసి ఓటర్లతో ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ప్రతిపక్ష పార్టీల హామీలు, నేతల కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేసే వైఎస్సార్ సీపీకి అందరూ అండగా నిలవాలన్నారు. అనంతరం గ్రామ ముఖ్యనాయకులు అందరు తామంతా వైఎస్సార్ సీపీకి అండగా ఉండటంతో పాటుగా చీరాల ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌ను గెలిపించుకుంటామని ఎమ్మెల్యే బలరాంకు హామీ ఇచ్చారు. మేజర్ గ్రామ పంచాయతీ అయిన వాడరేవు గ్రామంలో ఉన్న ముఖ్య నాయకులు అందరు సమావేశానికి హాజరయ్యారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అంకాళరెడ్డి, మాజీ సర్పంచ్ ఎరిపిల్లి రమణ, గ్రామ ముఖ్యనాయకులు అక్కల శ్రీనివాసరెడ్డి, ఐఆర్‌జీ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ మచ్చా సువార్తజ్యోతి, పిక్కి కాశీరావు, చేపల గాలి, ప్రేమ్ చంద్‌రెడ్డి, కనకారావు, పిక్కి నారాయణ, పెద్దబ్బాయి, నాగరాజు, అధికసంఖ్యలో మత్స్యకార సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా టీడీపీ కోడ్ ఉల్లంఘన



సూరేపల్లి ప్రాథమిక పాఠశాలలో వంట చేస్తున్న టీడీపీ నాయకులు

బల్లికురవ: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా టీడీపీ యథేచ్ఛగా కోడ్‌ను ఉల్లంఘిస్తోంది. కోడ్ అమలు చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతోనే కార్యక్రమాలు జరుగుతన్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని ముక్తేశ్వరం పంచాయతీలోని సూరేపల్లి గ్రామంలో సోమవారం రాత్రికి టీడీపీ నాయకుడు ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. దానిలో భాగంగా స్థానిక ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం రెండు గంటల తరువాత వంటావార్పు కార్యక్రమాన్ని పాఠశాలలో వంట చేయడం ప్రారంభించారు. కార్యక్రమానికి టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు ఇదే గ్రామానికి చెందిన వ్య కావడంతో భారీగా చేపట్టారు. విషయం తెలుసుకున్న స్థానిక ప్రజలు ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఇలా బరితెగించి పాఠశాలలో వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. తీరా విషయం బయటకు పొక్కడంతో అక్కడ నుంచి వంట చేసిన పాత్రలను రోడ్డుమీదకు తరలించినట్లు సమాచారం. ఏది ఏమైనా ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ప్రచార కార్యక్రమంలో భోజనాలు వండిపెట్టం కూడా కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందని వారికి తెలియదా ? అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. కారణమైన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మూకుమ్మడిగా వలంటీర్ల రాజీనామా



దగ్గుబాడులో కార్యదర్శి జోత్స్నకు రాజీనామా పత్రాలు అందిస్తున్న వలంటీర్లు



మోటుపల్లి సచివాలయ పరిధిలో రాజీనామాలు సమర్పిస్తున్న వలంటీర్‌లు

- కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామా

దగ్గుబాడు (కారంచేడు): వైఎస్సార్ సీపీ గెలుపు కోసం.. మళ్లీ మా నాయకుడు జగనన్నను సీఎంగా చూడాలనే ఆశతోనే మాకు అడ్డుగా ఉన్న వలంటీర్ల సేవలకు రాజీనామా చేస్తున్నామని మండలంలోని దగ్గుబాడు, కొడవలివారిపాలెం గ్రామాలకు చెందిన సుమారు 29 మంది గ్రామ సచివాలయ వలంటీర్లు సోమవారం రాజీనామాలు చేశారు. మండలంలోని దగ్గుబాడు గ్రామానికి చెందిన 22 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను గ్రామ కార్యదర్శి జోత్స్నకు అందించారు. కొడవలివారిపాలెం గ్రామానికి చెందిన ఏడు మంది వలంటీర్లు గ్రామ కార్యదర్శి జయప్రకాష్‌కు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ జగనన్న పాలనలో ఇంత వరకు గ్రామంలోని ఎంతో మందికి మా సేవలందించామన్నారు.



ఎంపీడీవో వరప్రసాద్‌కు రాజీనామా సమర్పిస్తున్న మున్నంవారిపాలెం వలంటీర్‌లు

చినగంజాం: మండలంలోని గొనసపూడి, మున్నంవారి పాలెం సచివాలయాల పరిధిలో సోమవారం 19 మంది గ్రామ వలంటీర్‌లు తమ రాజీనామాలను మూకుమ్మడిగాగ్రామ కార్యదర్శి కృపారావుకు సమర్పించారు. అదే విధంగా మండలంలోని మున్నంవారిపాలెం గ్రామ సచివాలయ పరిధిలో 10 మంది తమ రాజీనామాలను ఎంపీడీవో యూబీ వరప్రసాద్‌కు తమ రాజీనామాలను అందజేశారు. మండలంలోని మోటుపల్లి సచివాలయ పరిధిలో 19 మంది గ్రామ వాలంటీర్‌లు సోమవారం తమ రాజీనామాను గ్రామ కార్యదర్శి కత్తి శైలజకు అందజేశారు. ఎంపీటీసీ కొండూరు గోవింద్ ఆధ్వర్యంలో వారంతా తమ వ్యక్తిగత కారణాలతో వలంటీర్ విధుల నుంచి తప్పుకుంటున్నట్లు తెలిపారు.

జోరుగా వైఎస్సార్ సీపీ శ్రేణుల ప్రచారం



ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మార్టూరు: ఎన్నికల సందర్భంగా మార్టూరు మండల వైఎస్సార్ సీపీ నాయకులు సోమవారం రాత్రి స్థానిక తండాలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ గత ఐదేళ్లుగా పలు సంక్షేమ పథకాలను అందుకున్న ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలు కొనసాగడం కోసం మరోసారి పార్టీకి పట్టం కట్టాలని వారు ప్రచారం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భుక్య సునీతాబాయి, ఎంపీపీ భూక్యా శాంతిబాయి, ఉప సర్పంచ్ కాకోలు రామారావు, మండల కన్వీనర్ కాలేషావలి, ఎస్సీ సెల్ కన్వీనర్ అట్లూరు సుకుందరావు, గడ్డం మస్తాన్‌వలి, సులేమాన్, రషీద్ ఆనంద్, మోషే నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ

పర్చూరు (చినగంజాం): ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని పర్చూరు రిటర్నింగ్ అధికారి, బాపట్ల ఆర్డీఓ జీ రవీందర్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్ఎఫ్ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోలింగ్, సహాయ పోలింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారులకు, మాస్టర్ ట్రైనర్స్ ఇస్తున్న శిక్షణను ఆయన పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన మాక్ పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటింగ్ జరిగే ప్రక్రియను ఆయన పరిశీలించారు. నియోజక వర్గంలో ఉన్న 295 పోలింగ్ కేంద్రాలకు అవసరమైన ఈవీఎంలు, వీవీపీటీలు ఇప్పటికే స్ట్రాంగ్ రూంలకు చేరుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అధికారులు సీహెచ్ సుబ్బయ్య, సంధ్యశ్రీ, నాగరాజు, మెహర్‌బాబు, ఫణీంద్ర బాబు, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

వెంకటేష్‌కు 50 కుటుంబాల మద్దతు



అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్‌కు మద్దతు తెలుపుతున్న యువకులు

చీరాల టౌన్: మండలం వాడరేవు గ్రామంలో సుమారు 50 కుటుంబాలు చీరాల వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో తప్పనిసరిగా వైఎస్సార్ సీపీ ఎగురవేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పిక్కి విజయ్ కుమార్ (కొండబాబు), పిక్కి సామ్యేల్ (పాస్టర్), పిక్కి సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ ఎరిపిల్లి రమణ, పార యేసుబాబు, పిక్కి నారాయణ, అక్కల శ్రీనివాసరెడ్డి, చొడిపల్లి తాతరావు, దోని కనక రాజు, ఓసిపిల్లి రాజా బాబు, చేపల గాలి, మచ్చా సువార్త, ప్రేమ్ చంద్ రెడ్డి, గవిన యేసు, బి.యేసురత్నం, బెనుగు రాజు, గరివన ఇస్సాకు, జకయ్య గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా

సంతమాగులూరు (అద్దంకి రూరల్): మండలంలో 11 సమస్యాత్మక గ్రామాలు, 94 మందిపై రౌడీ షీట్లు ఉన్నాయని ఈ గ్రామాలపై, అటువంటి వారిపై, ప్రత్యేక నిఘా ఉంటుందని సంతమాగులూరు సీఐ కే. నరసింహారావు తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకర్లతో సార్వత్రిక ఎన్నికలో పరస్పర సహకారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ త్వరలో రౌడీ షీట్‌లో ఉన్న ప్రతి ఒక్కరిని పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తామన్నారు. గ్రామాల్లో ఎన్నికలు సజావుగా సాగనివ్వని వారిపై, సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసి రెచ్చగొట్టే వారిపై కూడా చర్యలు ఉండాయన్నారు. కార్యక్రమంలో ఎస్సై సురేష్ పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా హైస్కూల్, చీరాల

గౌరవనీయులైన తల్లిదండ్రులకు,

మదర్ థెరిస్సా ఇ.మీ. స్కూలు యజమాన్యం వారి విన్నపము. గత విద్యాసంవత్సరాల మాదిరిగానే రాబోయే విద్యాసంవత్సరాలు కూడా మదర్ థెరిస్సా స్కూల్ కాళికాంబ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి యాజమాన్య పర్యవేక్షణలోనే స్కూలు నిర్వహించబడుతుందని తెలియజేయుటకు సంతోషించుచున్నాము. వచ్చే విద్యాసంవత్సరమునకు 2024 – 2025 అడ్మిషన్లు జరుగుచున్నవి.

అడ్మిషన్లు జరుగుచున్నవి సంప్రదించవలెను.

ఇట్లు: మదర్ థెరిస్సా ఇ.మీ. స్కూలు యాజమాన్యం కొత్తపేట, చీరాల.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సింగరాయకొండ బ్రాంచ్

ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, ట్రంక్ రోడ్డు, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523101. ఫోన్ నెం.82100 09657

ఇ-మెయిల్ : ubin0805092@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ 30 రోజుల ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

పీపీ నుండి | తేది. 20.03.2024

శ్రీ రాజీవ్ చక్రవర్తి, చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సింగరాయకొండ తరఫున SARFAESI యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద

ఋణగ్రహీత(లు) / సహ-ఋణగ్రహీతలు / తనఖాదారు / హామీదారు :

1) శ్రీ కోడిపర్తి రాము, తండ్రి. కె. కోటయ్య, [illegible] రోడ్డు, [illegible] గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా–523292.

2) శ్రీ యామర్తి నాగేశ్వర రావు, తండ్రి. వై. వెంకట రామయ్య, [illegible], పాత సింగరాయకొండ, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా–523101.

విషయము : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తము రాబట్టుటకు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మీకు చెందిన ఆస్తిని విక్రయించుట

పై బ్యాంకు వారి ద్వారా 13(2) విభాగం క్రింద డిమాండ్ నోటీసు తేది.19.10.2023 న [illegible]

పై పద్ధ [illegible] 02.02.2024 న [illegible]

[illegible]

రిజర్వు ధర : రూ.4,97,000/-

[illegible]

స్థిరాస్తి వివరములు

[illegible]

ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.4,97,000/-

తేది : 16.04.2024 | సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి

స్థలం : సింగరాయకొండ | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సింగరాయకొండ బ్రాంచ్

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 25431

చీరాల డివిజన్

90101 55593 (చీరాల)

Office mail : sakshiongads@gmail.com